నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 02 నవంబర్ 2024 | పేజీలు 8

# 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలి : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నూరుశాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నగపాలక సంస్థ పరిధిలోని 36వ డివిజనల్ బట్వాడ పాలెంలో జిల్లా కలెక్టర్ వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉదయం 9 గంటలకు 60శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సాయంత్రానికి వంద శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెన్షన్లదారులను ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రన్ ఫర్ యూనిటీ : ఎస్పీ

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి (నేషనల్ యూనిటీ డే) వేడుకలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యూనిటీ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని 'భారతదేశ ఉక్కుమనిషి' విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్ నుండి 300 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో యూనిటీ రన్ నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, యువతతో దేశ అంతర్గత భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ సమైక్యత, సమగ్రతను అంకితభావంతో కాపాడిన ఉక్కుమనిషి సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహాత్ముల ఆశయాల వల్ల నేడు మనం స్వేచ్ఛగా, ఐక్యంగా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాలు భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని చాటుతూ, స్వాతంత్ర్యం వచ్చేనాటికి రాజరిక పాలనలో ఉన్న 565 సంస్థానాలను, స్వాతంత్ర్యం పొందిన తరువాత కేవలం ఒక్క సంవత్సరం కాలంలోనే భారతదేశంలో తన ధైర్య సాహసాలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి, భారత దేశ సమైక్యతకు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి, దేశ ప్రధమ -మిగతా 2లో

- సూపర్ సిక్స్ అమలుతో విపక్షం ఆరోపణలకు చెక్
- ప్రతి నాలుగు నెలలకో సిలెండర్ బుక్ చేసుకోవచ్చు
- సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటల్లో లబ్ధిదారులు సబ్సిడీ అకౌంట్‌లో జమ
- అమరజీవికి నివాళులు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



# అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుక

*నెల్లూరు/కోవూరు, మేజర్‌న్యూస్ :*

అక్క చెల్లెమ్మలకు ఉచిత సిలెండర్ల ఇవ్వడం ద్వారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండల కార్యాలయ ఆవరణలో ఉచిత సిలెండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రాణత్యాగం చేసి తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ.. రాష్ట్ర ఖజానాపై 2 వేల 684 కోట్ల రూపాయల భారం పడుతున్నా.. పేద మధ్య తరగతి వర్గాలకు ఆర్ధికంగా అండగా నిలవాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుకగా ఉచిత సిలెండర్లు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు కోటి 55 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ద్వారా లబ్ది పొందుతారన్నారు. పొదుపు సంఘాల ద్వారా రాష్టంలో చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా చంద్రబాబు 1999లో దీపం పథకాన్ని ప్రారంభించి అప్పట్లో దీపం పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారన్నారు. 25 ఏళ్ల తర్వాత అదే సంకల్పంతో దీపం 2 పథకాన్ని ప్రారంభించి గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేసి పేదలకు ఆదుకుంటున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం-2 పథకం ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ దీపం 2 లబ్దిదారులు ఏడాదికి మూడు విడతలుగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చున్నారు. -మిగతా 2లో

### కూలడానికి సిద్ధంగా ఉన్న

# ఎంపీడీఓ కార్యాలయం

### బిక్కు బిక్కుమంటూ.. సిబ్బంది విధులు



నెర్రలు చీలిన ఎంపీడీఓ కార్యాలయంలోని గది

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ఎంపీడీవో కార్యాలయానికి సొంత భవనం లేక స్త్రీ శక్తి భవనంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ భవనం గోడలు పిల్లర్స్‌కు సంబంధం లేకుండా భూమిలోకి కుంగి రేపో మాపో కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసే అధికారులు, సిబ్బంది ఏమి చేయలేని పరిస్థితిలో విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా.. ఎంపీడీవో భవనాన్ని నిర్మిస్తున్నామని చెబుతున్నారే తప్ప, ఆచరణకు నోచుకోలేదు. గత ప్రభుత్వంలో -మిగతా 2లో

# జమిలికి సిద్ధంగా ఉండాలి

### వైసీపీ శ్రేణులకు కాకాణి సూచన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలంలోని కసుమూరు, శ్రీరామపురం గ్రామాలలో పర్యటించిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి.. వైసీపీ శ్రేణులు జమిలి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కసుమూరులో ఇటీవల ప్రమాదానికి గురైన వైసీపీ నాయకులు పఠాన్ హుసేన్‌ను, అనారోగ్యానికి గురైన షేక్ ఇలియాజ్‌ను, ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీరామపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నెల్లూరు రవీంద్ర నాయుడు సతీమణి సుధమ్మను కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'ఒక దేశం - ఒక ఎన్నికలు' విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని -మిగతా 2లో



2లో

మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

# త్వరలో రూ.1000కే ఇసుక

- ధరలు తగ్గిస్తే ధర్నాలు ఏంటో.. విడ్డూరంగా ఉంది
- మూడు సిలిండర్లపై మహిళలందరూ సంతోషంగా ఉన్నారు
- ఖజానా ఖాళీ అయినా.. 1వ తేదే ఫించన్లు అందిస్తున్నాం
- అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం
- రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే టీడీపీకి రెండు కళ్లు
- రానున్న ఐదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో లబ్ధిదారులకి పెన్షన్లు పంపిణీ

# అక్క చెల్లెమ్మలకు దీపావళి కానుక

*(మొదటి పేజీ తరువాయి)*




మొదటి ఉచిత సిలిండర్ మార్చి 31, 2025 తేదీ వరకు బుక్ చేసుకోవచ్చని రెండవ సిలిండరు 31 జూలై 2025, వరకు మూడవ సిలిండర్‌కు 30 నవంబరు 2025 తేదీ వరకు బుకింగ్ చేసుకోవచ్చని దీపం 2 విధి విధానాలను ఆమె ప్రజలకు వివరించారు. గ్యాస్ సిలిండర్ ఇంటికి చేరిన 48 గంటలలో లబ్ధిదారులు సిలిండర్‌కు చెల్లించిన డబ్బులు తిరిగి మీ ఖాతాలలో జమ అవుతాయన్నారు. అనంతరం లబ్దిదారులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గ్యాస్ సిలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానంద, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు మల్లారెడ్డి, ఎంపిపి తుమ్మల పార్వతి, లేగుంట పాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి వెంకట రమణమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, అశోక్ రెడ్డి, బాలరవి, చెరుకూరు మహేష్, లక్ష్మి నరసింహ రెడ్డి, సాలూరి వెంకటేశ్వర్లు, అన్నెం వంశీకృష్ణ, జహాంగీర్, జమీర్, ఫిరోజ్, నాగరెడ్డి హరికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# త్వరలో రూ.1000కే ఇసుక

## 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో లబ్ధిదారులకి పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతీ నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికి ఫించన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని 3వ డివిజన్ ధీనదయాళ్ నగర్‌లో నవంబరు 1వ తేదీ ఫించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని లబ్ధిదారులకి ఇంటికెళ్లి ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతీ నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికే ఫించన్లు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి.. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని మండిపడ్డారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే సూపర్ సిక్స్‌ని అమలు చేస్తున్నారన్నారు. మా మీద కోపంతో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫించన్లు సక్రమంగా ఇవ్వకుండా సచివాలయాలకు పిలిపించి అవ్వాతాతల్ని నానా ఇబ్బందులకి గురి చేశాడన్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రతీ నెలా 1వ తేదే ఉదయం 6 గంటలకే పంపిణీ మొదలు పెట్టి.. అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ కలిసి ఇంటింటికెళ్లి లబ్ధిదారులకి ఫించన్లు అందచేసి 98 శాతం పూర్తి చేస్తున్నామని చెప్పారు. పెన్షన్లు పెంచుతున్నట్లు ఇచ్చిన మాట తప్పకూడదని సీఎం చంద్రబాబు ఖజానా ఖాళీ అయినా లబ్ధిదారులకి ఫించన్లు అందచేస్తున్నారన్నారు. సంవత్సరం మహిళలకి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేస్తామని చెప్పారని.. ఆ కార్యక్రమాన్ని శ్రీకాకుళం సీఎం చంద్రబాబు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభిస్తున్నారని, ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం అంత త్వరగా అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలందరూ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతీ నెలా నేనే స్వయంగా వచ్చి ఫించన్లు ఇస్తుంటే, లబ్ధిదారుల ఆనందానికి హద్దులేవన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం లేదని వైసీపీపై తనదైన శైలిలో నారాయణ సెటైర్లు వేశారు. అయినా కూడా ఉచిత ఇసుక పాలసీపై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 15వ తేదీ వరకు రివర్‌లో సాండ్ తీసేందుకు వీలు లేదన్నారు. అక్టోబర్ 15 తరువాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చామన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల ట్రాక్టర్ ఇసుక రూ.4 వేల నుంచి 5 వేలు ఉంటే ఒక్క సారిగా రూ.2వేల నుంచి 1500లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ.1500లు, దూరంగా ఉంటే రూ.2 వేలలోపు ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా, స్వేచ్ఛగా తీసుకెళుతున్నారన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ.1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలకి తెలుసునని వైసీపీ వాళ్లు చేస్తోన్న రాద్ధాంతాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవా చేశారు. ఏం చేయాలో, ఎలా చేయాలో నాకు ఒకరు చెపాల్సిన అవసరం లేదని, నేను అధికారులతో, ప్రజాప్రతినిధులతో నిత్యం మాట్లాడుతూనే ఉంటానన్నారు. ప్రభుత్వం ఏదైతే డిసైడ్ చేస్తుంటే దానిని అమలు చేయడమే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత అని చెప్పారు. రాబోయే 10, 15 రోజుల్లో ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని ప్రజలకి ఆయన శుభవార్త చెప్పారు. మేము ధరలు తగ్గిస్తే ఇప్పుడు వైసీపీ వాళ్లు ధర్నాలు చేయడం ఏంటోనని, అది విడ్డూరంగా ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వాళ్లు ఎందుకు ధర్నా చేశారో అర్థం కాక ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రెండు కళ్లు లాంటివన్నారు. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అలాంటి విజన్‌తోనే సీఎం చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. రాష్ట్రానికి ఎంతో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కూడా విదేశాల్లో పర్యటిస్తూ.. మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో నగరంలోని రోడ్లు, డ్రైన్లన్నీ పూర్తిగా కంప్లీట్ చేస్తామని చెప్పారు. 2019 నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాజెక్టుల కోసం హడ్కో లోను రూ. 1100 కోట్లను మంజూరు చేయించానన్నారు. దాంట్లో హడ్కో లోను ఇచ్చిందని పనులు కూడా ప్రారంభించామన్నారు. హడ్కో నుంచి రూ. 165 కోట్లు రావాల్సి ఉంటే గత ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. మా మీద కోపం ఉండవచ్చని, ప్రజలేం పాపం చేశారని, ఆ రూ.165 కోట్లు ఎందుకు వదిలేశారని ఆయన గత ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసి.. నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డితోపాటు మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 3వ డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ : ఎస్పీ




*(మొదటి పేజీ తరువాయి)*

హెూమ్ మినిస్టర్ పటేల్ అని చెప్పారు. దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలు కీలక పాత్ర పోషించి, ఎనలేని సేవలందించి చరిత్ర పుటల్లో అగ్రస్థానంలో నిలిచారన్నారు. దేశవాసులందరం 31, అక్టోబర్‌న "రాష్ట్రీయ ఏక్తా దివస్"గా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశానికి పటేల్ అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ ఐక్యత, సౌభ్రాత్రత్వం, అంతర్గత భద్రతకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన పటేల్ 1950 వ సంవత్సరం డిసెంబర్ 15 న తుది శ్వాస విడిచారని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ, రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ , మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాస రావు, నగర డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, ఏఆర్ వెంకటేశ్వర రావు, హెూంగార్డ్ డీఎస్పీ సంకురయ్య, సీఐలు కోటేశ్వరరావు, అన్వర్ బాషా, శ్రీనివాసరావు, రోశయ్య, కిషోర్ కుమార్, సాంబశివరావు, జిల్లా పోలీస్ అసోయేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాదరావు, నాయకులు తురక శ్రీనివాసులు, రమణయ్య, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జమిలికి సిద్ధంగా ఉండాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రకటించిన నేపథ్యంలో.. 2026 సంవత్సరంలోనే సార్వత్రిక ఎన్నికలు జరగవచ్చని, ఆంధ్ర రాష్ట్రంలో ఏనాడూ ఎన్నికలు జరిగినా.. నెల్లూరు జిల్లాలోని వైసీపీ శ్రేణులంతా ఒక్కతాటిపైకి వచ్చి, వైసీపీకి సహకరించాలన్నారు. కూటమి ప్రభుత్వం 5 నెలల కాలంలోనే, పాలనలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందడంతో ప్రజలలో పెద్ద ఎత్తున వ్యతిరేకత కనబడుతోందన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి మద్దతుగా ఓటు వేసి మోసపోయామని, ఈసారి వైసీపీకి అండగా నిలవాలని, అతి తక్కువ కాలంలోనే మాట్లాడుకోవడం ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వంలో మాఫియాలు రాజ్యమేలుతున్నాయి తప్ప, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియా, బూడిద మాఫియా, మట్టి మాఫియా, రియల్ ఎస్టేట్ మాఫియాలు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయన్నారు. జిల్లాలో వైసీపీకి అండగా నిలిచి ఎవ్వరికీ ఎక్కడ కష్టం వచ్చినా.. అండగా నిలబడుతామన్నారు. జిల్లాలో ఎక్కడ పర్యటించినా.. విశేషంగా ఆదరిస్తున్న వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కూలడానికి సిద్ధంగా ఉన్న

## ఎంపీడీఓ కార్యాలయం

*(మొదటి పేజీ తరువాయి)*

జలదంకిలోని ఓ ప్రైవేటు భవనంలో ఎంపీడీవో కార్యాలయం ఉండేది. అక్కడి నుంచి ఖాళీ చేయించడంతో, స్త్రీ మహిళా భవనంలోకి మార్చారు. భారీ వర్షాలు కురిసినా.. తుఫాను ప్రభావమైనా.. భవనం ఎక్కడ కూలిపోతుందో అని చూసేవాళ్ళు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యాలయంలోనే ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం ఉంది. చిన్నపాటి వర్షానికి గోడల పగుళ్లలో నుంచి నీళ్లు కార్యాలయంలోకి చేరుతూ ఉంటాయి. కార్యాలయ సిబ్బంది చేసేదేమీ లేక వర్షం వస్తే ఫైళ్ళు పక్కకి మార్చుకోవడం, బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని నిర్మించాల్సిందిగా మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల

# చేయాలని మంత్రి ఆనంకు ఏపీఎస్ నాయకులు వినతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దేవదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని శుక్రవారం కలిసి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ మహంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్‌కి వసతి దీవెన, విద్యా దీవెన అని పేరు మార్చి సరైన సమయానికి విద్యార్థులకు ఫీజు అందించకుండా అనేక ఇబ్బందులు గురి చేయడం జరిగిందని అదేవిధంగా ఈ విద్యా దీవెన వసతి దీవెన సంబంధించి గత ప్రభుత్వం 3480 కోట్లు పెండింగ్లో ఉన్నాయి. కళాశాలలో ఫీజు కడితే గాని సర్టిఫికెట్లు ఇవ్వమని చెప్పడంతో అనేకమంది ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా 2024–25 విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు ఫీజు రియంబర్స్మెంట్ పైన ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులపై కళాశాల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని ఒత్తిడి పెడుతున్నారు. కావున పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ఈ విద్యా సంవత్సరం సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ కూడా విడుదల చేయాలని విద్యార్థుల పక్షాన, విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) విద్యార్థి నాయకులు శ్రీరామ్ రెడ్డి, వినయ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ సారథి చిమట గణపతి మృతి



**కావలి, మేజర్‌న్యూస్ :** అతి చిన్న వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరి పార్టీ విడిపోయిన తర్వాత మార్క్సిస్ట్ నెల్లూరు జిల్లా కావలి తాలూకా కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యునిగా చిమట గణపతి పని చేశారు. ఆయన శుక్రవారం ఉదయం విశాఖపట్టణంలో తన కొడుకు దగ్గర వృద్ధాప్యంలో చనిపోయారు. చిమట సుబ్బయ్య–రామసీతమ్మ దంపతులకు 1937 ఆగస్టు 10న జన్మించారు. ఆయన సొంత గ్రామం సాయి పేట ప్రాథమిక విద్య సాయి పేటలో డిగ్రీని జవహర్ భారతి కళాశాలలో పూర్తిచేసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో తొలితరం సాయి పేట నాయకులు దామా చెంచయ్య, పొందూరు వెంకయ్యలతోపాటు యువజన సంఘం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ, పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు. 1960లో జరిగిన భూమి శిస్తు, అధిక ధరల వ్యతిరేక పోరాటంలో ఆయనను అరెస్టు చేశారు. మూడు నెలలు జైలు జీవితాన్ని గడిపారు. పార్టీ విడిపోయిన అనంతరం మార్క్సిస్టు వైపు నిలిచి ఆనాటి నక్సలైట్ల దాడులను దీటుగా ఎదుర్కొని నిలబడ్డారు. ఎమర్జెన్సీలో కొద్దికాలం రహస్య జీవితాన్ని గడిపారు. రైల్వే సమ్మె సందర్భంగా బిట్రగుంట ఉద్యమానికి గట్టి మద్దతును ఇచ్చారు. కావలి రైతాంగ అఖిలపక్ష ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారు. అన్నిటిని మించి కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థి ఉద్యమాన్ని అంటిపెట్టుకొని విద్యార్థాగానికి అనేక మందిని పూర్తి కాలం కార్యకర్తలుగా ప్రోత్సహించి వారిని పంపించడం జరిగింది. సిపిఎం ప్రస్తుత పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు రాష్ట్ర కార్యదర్శి మీ శ్రీనివాసరావు కూడా అలా వచ్చిన వారిలో ఉన్నారు. కావలిలో జరిగిన భూ పోరాటంలో ఆయన పాత్ర కీలకంగా ఉన్నింది. ఆయన పార్టీలో జీవిత కాలం కార్యకర్తగా తాలూకా కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యునిగా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కావలి పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చిమట గణపయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి కుమారులు విప్లవ కుమార్ తో ఫోన్లో మాట్లాడుతూ.. ఆయన పార్టీకి చేసిన కృషిని కొనియాడారు.

తెలుగువారి ఆత్మ గౌరవాన్ని

# నిలబెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

**ఆయన త్యాగ ఫలితమే నేడు**
**ఆంధ్రప్రదేశ్ అవతరణ : ఎమ్మెల్యే కావ్య**



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి స్థానిక ట్రంకు రోడ్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఉండాలని తెలుగు వారంతా ఒకచోట ఉండాలని పొట్టి శ్రీరాములు కృషి చేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితంగా 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నాటి ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరపడం జరిగిందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్ర విడిపోయిన తర్వాత జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ చరిత్రలో భాషా రాష్ట్రాల కోసం 56 రోజుల పాటు ఆమరణ దీక్ష చేపట్టి అమరుడైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఆయన దహన సంస్కారాలకు సైతం ఎవరు ముందుకు రాని సమయంలో సాదు. సుబ్రహ్మణ్యం, ఘంటసాల. వెంకటేశ్వర్లు పిలుపుతో లక్షలాదిమంది జనం మద్రాస్ కు బయలుదేరి వచ్చి అంతిమ సంస్కారంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను పునికి పుచ్చుకొని తెలుగువారు తలెత్తుకునే విధంగా తెలుగు భాషను రెండో ప్రాధాన్యత భాషగా నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడురు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి విలువను ఎన్టీఆర్ పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య అధ్యక్షులు తట్టవర్తి రమేష్, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరువీధి ప్రసాదు, తటవర్తి వాసు ఆర్యవైశ్య నాయకులు టిడిపి, జనసేన, బీజేపీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూరి వెంకటేశ్వర్లు

## కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం లోపాడు హరిజన నివాసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూరిశెట్టి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఉన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం టిడిపి శ్రేణులతో కలిసి వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వారి యోగక్షేమాలు కూడా అడిగి తెలుసుకున్నారు.

## టీటీడీ బోర్డు మెంబర్ నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు

▶▶ హర్షం వ్యక్తం చేసిన పెనుబాపల వెంకటేశ్వర్లు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతరావుని ఎన్డీఏ కూటమి టీటీడీ బోర్డు మెంబర్గా నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి పెనుబాపుల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మలకు అన్యాయం జరిగిందని, నూతనంగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని కులాల, వర్గాల వారికి సమన్యాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా నాయి బ్రాహ్మణ సంఘానికి గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటామని అన్నారు.

## పించన్ల పంపిణీని పరిశీలించిన ఎంపీడీఓ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం పరిధిలోని నవంబర్ 1వ తేదీన వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, అంగవైకల్య పెన్షన్లను పంపిణీలో భాగంగా సైదాపురం సచివాలయం, అనంత మడుగు, చాగణం సచివాలయాల పరిధిలో పెన్షన్ పంపిణీ సరళని సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, పరిశీలించారు. పంపిణీలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అయినటువంటి చగణంలో సుబ్రమణ్యం రాజు, సైదాపురంలో వరిగొండ సురేంద్ర, పొక్కాలు ప్రసాద్ పెన్షన్ ఇచ్చే కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### గండిపాలెంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని శుక్రవారం ఆ గ్రామానికి చెందిన యువత ఎక్సైజ్ సీఐ లక్ష్మణస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇతర ప్రాంతంలో మంజూరైన మద్యం దుకాణాన్ని కొంతమంది తమ గ్రామంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలా జరిగితే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గతంలోనూ తమ గ్రామంలో ఉన్న మద్యం దుకాణాన్ని ముకుమ్మడిగా ఆందోళనలతో మూయించామన్నారు. స్పందించిన సీఐ పరిశీలించిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిబత్తిన సాయి. జనసేన నాయకులు షేక్ ఇమ్రాన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కోసమే 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారు
- భావి తరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు
- అక్క చెల్లెళ్లకు మూడు సిలెండర్లు ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నాం
- విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తుమ్మగుంట అయ్యప్ప ఆలయాభివృద్ధికి కృషి
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** జీవిత చరమాంక దశలో వృద్ధులైన అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారనీ కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు మండలం చౌకిచర్ల పంచాయతీ పరిధిలోని తుమ్మగుంట గ్రామంలో శుక్రవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి పెన్షన్లు అందచేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు విచారించారు. వివిధ సమస్యలపై స్థానికులు యిచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం తుమ్మగుంట గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించారు. అయ్యప్ప స్వామి ఆలయానికి సంబంధించి అధ్వాన పరిస్థితిలో వున్న స్నానపు గదులు మరియు టాయిలెట్ల పరిస్థితి చూసి చలించి పోయారు. అయ్యప్ప ఆలయ ఆలయ ప్రాంగంణంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ యిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందించే సామర్థ్యం ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. దివ్యాంగులు సైతం మరొకరిపై ఆధారపడకుండా గౌవప్రదమైన జీవితం గడిపేందుకై గతంలో ఇస్తున్న మొత్తాన్ని రెట్టింపు చేసి 6 వేలు ఇస్తున్నామన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాని యువత నిరాశ నిస్పృహలో వున్నారని నాడు నేడని హడాహుడి తప్ప గత ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం భర్తీ కాలేదన్నారు. అధికారం చేపట్టిన కొన్ని గంటల లోపే మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల 437 ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటీఫికేషన్ విడుదల చేసి చదువుకున్న యువత పాలిట చంద్రబాబు నాయుడు ఉపాధి ప్రదాతగా మారారన్నారు. పట్టణ ప్రాంతాలలో అభాగ్యుల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం నిర్ధయగా మూసేసినా అన్న క్యాంటీన్లు తిరిగి కొనసాగేలా నిర్ణయం తీసుకొని పట్టణ ప్రాంతాలలో వేలాది మందికి ఆకలి తీరుస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఐదేళ్లకు సరిపడా సంక్షేమం మరియు అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పునాదులు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టీడీపీ మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, స్థానిక నాయకులు ఓగు నాగేశ్వరరావు, కొల్ల వెంకయ్య, సమాధి శ్రీనివాసులు, రాధాకృష్ణా రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** గిరిజన మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడు మల్లినేని పెంచలనాయుడిని వెంటనే అరెస్ట్ చేయాలని, కేసు ఉపసంహరించు కోవాలంటూ భాధితురాల్ని బెదిరించిన తిరుపతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. చేజర్ల మండలం యనమదల గ్రామంలో గిరిజన మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన పెంచలనాయుడ్ని వెంటనే అరెస్టు చేయాలని యానాదుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు యానాదుల సంక్షేమ సంఘం బృందం యనమదల ఎస్టీ కాలనీకి వెళ్లి భాధితురాలితో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకోవడమైనది. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జిల్లా అధికారులు స్పందించి భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే పై కేసును ఉపసంహరించుకోవాలని భాధితురాలిని బెదిరించిన తిరుపతిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితురాలికి నిందితుల వైపు నుంచి బెదిరింపులు ఎక్కువ అయ్యాయని, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రక్షణ కల్పించాలని కోరారు. ఇప్పటికే నమోదైన కేసు విచారణ త్వరగా పూర్తి చేయాలని, తిరుపతిరెడ్డిపై వెంటనే కేసు నమోదు చేయాలని ఆత్మకూరు డీఎస్పీని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర నాయకులు తిరివీధి సతీష్ చంద్ర, మల్లిక నాగరాజు పాల్గొన్నారు.

# పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం డీసీపీవో బి.సురేష్ ఆత్మకూరు బస్టాండ్ నందు పిల్లలతో బిక్షాటన చేసే వారి పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో నలుగురు పిల్లల్ని రెస్క్యూ చేసి వారు వారధి సెంటర్, గాంధీ గిరిజన కాలనీ వాసులుగా గుర్తించి వారి తల్లిదండ్రులు దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులకు పిల్లలకు 50 కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇచ్చి ఈ బాలలు ఎందుకు బిక్షాటన చేస్తున్నారు ఇలా బిక్షాటన చేయిస్తే తల్లిదండ్రులు పైన కేసులు కట్టిస్తాము అని తెలియజేసి ఒక పాపను గాంధీగిరిజన కాలనీలోని ఎంపీపీ స్కూల్‌లో చేర్పించి బిక్షాటన ఎందుకు చేపిస్తున్నారని కాలనీ వాసులను అడుగగా కాలనీ వారు పండగలకు పంపుతున్నాము. ఇంకా ఆలా కూడా పంపించము అని తెలియజేశారు. ఒక వేళ ఇలా పిల్లల చేత బిక్షాటన చేపిస్తే ఇంకా ఊరుకునేది లేదు తల్లిదండ్రులు పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాను అని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసీపీస్ సిబ్బంది సమత, సుజాత, రత్నం, సుమలత, అంగన్వాడి టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు సభ్యురాలిగా పద్మశాలి నేత తమ్మిశెట్టి జానకిదేవి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవాస్థనం బోర్డు సభ్యురాలిగా పద్మశాలి నేత తమ్మిశెట్టి జానకి దేవికి నెల్లూరు జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘ నేతలు అఖిలభారత చేనేత విభాగం జాతీయ అధ్యక్షులు బూదాటి రాదయ్య జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు నందం అశ్వద్ధామ అఖిలభారత పద్మశాలి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. టీటీడీ బోర్డులో మంగళగిరికి చెందిన తమ్మిశెట్టి జానకిదేవి (పద్మశాలీయ)కి అవకాశం లభించింది. ఆమె రాజకీయ ప్రస్థానం బీజేపితో ప్రారంభమైంది. ఆ తరువాత మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీలో చేరి, మంగళగిరి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసి ఓడిపోయారు. ఆ తరువాత టీడీపీలో చేరి, పార్టీ కోసం, ముఖ్యంగా లోకేష్ విజయం కోసం కృషి చేశారు. అదేవిధంగా పార్టీకి అంకితభావంతో పనిచేయడం ఒక మంగళగిరి కాకుండా రాష్ట్రంలోని నలుమూలల పద్మశాలీలు మరియు నేతన్నలు ఉన్న ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి కూటమి అభ్యర్థుల విజయం కోసం విశేషంగా కృషి చేశారు ఆమె సేవలను గుర్తించిన టిడిపి అధినేత చంద్రబాబు ఆమెకు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యురాలుగా నియమించడం హర్షనీయం చంద్రబాబుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి నేతన్నలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి : మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ శుక్రవారం పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ.. ఈరోజు ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాద్యులు తెలుగు ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టిశ్రీరాములు అని తెలియజేశారు. వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ వారికీ ఘన నివాళి అర్పించడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈనాటి యువత పొట్టిశ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్, మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటురు శ్రీనివాసులు, నాయకులూ సిరాజ్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసా స్కూల్లో అన్నదాత సుఖీభవ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని శ్రీ శ్రీనివాస హై స్కూల్ శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ నందు ప్రతి గురువారం ప్రతి విద్యార్థి విద్యార్థినులు, ఉపాధ్యాయులు దోసిడితో తెచ్చిన బియ్యాన్ని అన్నదాత సుఖీభవ అనేటువంటి కార్యక్రమం నిర్వహిస్తుం టారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన ఉన్న ఎస్టీ కాలనీలో ప్రతి ఇంటికి మా విద్యార్థుల చేతనే ఆ బియ్యాన్ని వారికి ఇప్పించి, వారం వారం తెచ్చిపోసినటువంటి బియ్యాన్ని ఏ విధంగా ఉపయోగించవచ్చు అనేటువంటి విషయాన్ని అనుభవ పూర్వకంగా మా విద్యార్థులు అనుభూతి పొందాలని వారిచేతనే ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గార్లపాటి సురేష్ బాబు, డైరెక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి, ఏఐ నెహేమియా తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు, మాతో వచ్చిన అతిధి ఎండీ సాధిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

# రైతుల పంటకు నీరు అందించే బాధ్యత నాది : ఎమ్మెల్యే ఇంటూరి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో శుక్రవారం ఉదయం 11 గంటలకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, అధికారులు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రాజెక్టులో ప్రస్తుతం 19 అడుగుల నీరు ఉందని, ఆయకట్టు కింద ఉన్న రైతులు నారుమళ్లకు నీరు విడుదల చేయుటకు అధికారులతో చర్చించి తేదీ నిర్ణయిస్తామని తెలిపారు.. ఈ సీజన్లో రాళ్లపాడు ప్రాజెక్టు కింద ప్రతి రైతు పొలానికి నీరు అందించే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు కేటాయించిన 1.5 టిఎంసి నీరు కచ్చితంగా ప్రాజెక్టుకు చేరేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు అందరి సహకారంతో గత ఐదేళ్లలో సాగుకు నోచుకోని ఆయకట్టు రైతు పొలాలకు కూటమి ప్రభుత్వంలో నీరు అందించి వరి పంట పండించేందుకు, రైతులు కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టు వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, సోమశిల నుంచి మనకు రావాల్సిన నీటి వాటాను కూడా సక్రమంగా ప్రాజెక్టుకు తీసుకురాలేకపోయారని, ప్రాజెక్టుపై సరైన పర్యవేక్షణ లేక ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని కనీసం కాలువల్లో పూడిక కూడా తీయలేకపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రుల సహకారంతో ప్రాజెక్ట్ నిర్వహణకు 36 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందని,

- రాళ్లపాడు ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం
- సోమశిల ప్రాజెక్ట్ నుంచి రావలసిన 1.5 టీఎంసీలు నీటిని త్వరగతిన రాళ్లపాడు ప్రాజెక్టుకు చేర్చే బాధ్యత నాది

ప్రస్తుతం రాళ్లపాడు ఎడమ, కుడి కాలువలలో పూడిక, జంగిల్ క్లియరెన్స్ పనులు రెండు రోజుల్లో పూర్తవుతాయని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు పర్యవేక్షణకు 8 మంది లస్కర్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. సోమశిల ప్రాజెక్టు నుంచి మనకు రావాల్సిన వాటా 1.5 టిఎంసి నీటిని ప్రాజెక్టుకు నింపే బాధ్యతను సోదరుడు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ఉత్తర కాలువపై ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరగతిన ప్రాజెక్టుకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే గారు తెలిపారు.. సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్ట్ కు నీరు చేరే ఉత్తర కాలువపై అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ప్రాజెక్టుకు రోజుకు ఎంత మొత్తంలో నీరు చేరుతుందో వివరాలను తమకు తెలపాలని ఎమ్మెల్యే అధికారులు సూచించారు. కందుకూరు నియోజకవర్గం వర్షాధారిత ప్రాంతం కావడంతో ప్రాంతం కావడంతో త్రాగు, సాగు నీరు ఇబ్బంది లేకుండా వెలుగొండ ప్రాజెక్ట్ నుంచి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు వచ్చేలా ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కలిగిరి మండలం జిర్రావారిపాలెంలో




గ్రామం వద్ద సోమశిల ప్రాజెక్ట్ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు నీరు ప్రవహించే ఉత్తర కాలువపై నీటి ప్రవాహం సక్రమంగా జరగటం లేదని ఆయకట్టు రైతుల ద్వారా తెలుసుకొని, ఇటీవల ఎమ్మెల్యే సొంత నిధులతో పైపు కల్వర్టు నిర్మాణం, మట్టి పూడికను తీపించి ప్రాజెక్టుకు నీరు సక్రమంగా చేరేందుకు తీసుకున్న చర్యలపై రాళ్లపాడు ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, రాళ్లపాడు ప్రాజెక్ట్ గ్రామ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి

## మాజీ మంత్రి కాకాణికి అధికార పార్టీ సూచన

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను గౌరవిస్తూ రాజకీయంగా విమర్శలు చేయడం నేర్చుకోవాలని ఏక వచనం చేస్తూ సంబోధిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మండల తెలుగుదేశం పార్టీ ఆరోపణ చేసింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్య దర్శి మాట్లాడారు. మంత్రి నారాయణపై మాజీమంత్రి కాకాణి ఏకవచనంతో విమర్శలు చేసి అగౌరవ పరిచినట్లు ఆయన తప్పు పట్టారు. ఇంకా అధికార భ్రమలో ఉన్న కాకాణి విమర్శలు మానుకుంటే మంచిదని పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు అమలు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి మండల పార్టీ తరపున




ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని పార్టీ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు మునిరెడ్డి, మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు ఏడుకొండలు, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నియోజకవర్గం అధ్యక్షుడు శంకర్, బ్రహ్మ దేవి నాయకులు సతీష్ నాయుడు, నాగేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల కొండ బిట్రగుంట నందు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మండల విద్యాధికారి శ్రీ పిఎల్ నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలకు శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసాదరావు సహోపాధ్యాయుని డి.విజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పండగ వాతావరణంలో..

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం

## మంత్రికి స్వాగతం పలికిన స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీఓ పావనిలు అందజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని మంత్రి ఆనం పేర్కొన్నారు. మహిళల కళ్ళల్లో ఆనందం నింపుతూ దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని కూటమి ప్రభుత్వం నేరవేర్చిందని మంత్రి పేర్కొన్నారు. భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని, రాష్ట్రంలోని మహిళలందరి తరపున మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలని మంత్రి ఆనం తెలిపారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామన్నారు. సిలిండర్ బుక్ చేసుకున్న 48గంటల్లోగా వినియోగదారులు ఇచ్చిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఆత్మకూరు పట్టణంలో 23313, జిల్లాలో 406552 మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు శ్రీకారం చుట్టామని, కోట్లాది రూపాయల ఖర్చును భరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి : బీజేపీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలపేటలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి బిజెపి నేత మిడతల రమేష్ నేతృత్వంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మూలాపేటలో దళితులకు ఆలయ ప్రవేశం చేయించిన అంటరానితనం మీద పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు సేవలను ఈ సందర్భంగా కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. మద్రాస్ ప్రేసిడెన్సి మూలంగా తెలుగు భాష ప్రజానీకానికి జరుగుతున్న వివక్షతను గుర్తించి ఆమరణ నిరాహార దీక్ష ద్వారా ఆయన ప్రాణ త్యాగం చేసినందువలన ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైందని బీజేపీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు నాగేంద్ర సింగ్, చిరువెల చంద్ర, వీర రాఘవులు, నీలి శెట్టి లక్ష్మణరావు, సరస్వతి, భాస్కర్, సుప్రియ, పద్మ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# గృహిణులు చంద్రబాబుకు రుణపడి ఉండాలి : ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలంలో సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా శుక్రవారం తుమ్మలపెంట గ్రామంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. దీపం-2 పథకంగా వ్యవహరిస్తున్న ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి తొలి విడతగా గ్యాస్ సిలిండర్లు పంపిణీకి అయ్యే మొత్తం 894 కోట్ల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్రోలియం సంస్థకు అందజేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒక్క కోటి 55 లక్షల లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందని వారు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక విషయం, అలాగే సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను ఎవరు నమ్మద్దని తెలిపారు. ఉచిత సిలిండర్ల పథకానికి సంబంధించిన ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీపం పథకానికి అవసరమైన నిధుల్ని ప్రభుత్వం విడుదల చేశారని తెలిపారు. అలాగే తుమ్మలపెంట



గ్రామాల్లో మహిళల గృహానికి వెళ్లి స్వయంగా గ్యాస్ సిలిండర్‌ను బిగించి వెలిగించడం జరిగింది. ముందుగా ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతురణ దినోత్సవాన్ని శుక్రవారం ఆర్య వైశ్య సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ బస్టాండు ఆవరణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య నాయకులు గుర్రం. మీరా మధు, అమర్తలూరు. చెంచయ్య, ఆదూరు. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను సాధించాలన్నారు. 1953 నవంబర్ 1న తెలుగు మాట్లాడే 11 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజలు మాట్లాడే బాష ఆధారంగా ఏర్పడిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రకెక్కిందన్నారు. మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు వారసులుగా నేడు ఆర్యవైశ్యులు కొనసాగుతున్నారంటే రాష్ట్రానికి, దేశానికి ఆ మహానుభావులు చేసిన సేవలే కారణమని అన్నారు. తెలుగు మాట్లాడే వాళ్ళకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరాహారదీక్ష చేస్తూ తన ప్రాణాలను త్యాగం చేసి అమరజీవిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా మజ్జిగ, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఇటీవల అకాల మరణం పొందిన కిషోర్ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, ఆకులూరి విజయ, పిన్నెల ప్రభాకర్, రాజా సురేంద్ర, తన్నీరు. సాయి చందు, సురేష్, కృష్ణం రమణయ్య, చిన్ని రవి, అనిశెట్టి వెంకటేశ్వర్లు, మణిస్వామి, చిట్లూరు. సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, ఆకులూరు మధు, నున్న రమేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వల్లభాయ్ పటేల్ జయంతి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం భారత మొట్టమొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ సమాఖ్య దినం (నేషనల్ యూనిటీ డే)గా పాటిద్దామని బిటెక్ విద్యార్థిని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్‌ఉజ్ భారత దేశమునకు చేసిన సేవలు విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేస్తూ.. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రాచరిక రాష్ట్రాలను భారత సమాఖ్యలో విలీనం చేయడానికి చేసిన తిరుగులేని ప్రయత్నాలకు "భారతదేశపు ఉక్కు మనిషి" అని పిలువబడ్డాడు అని, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రి అయ్యేందుకు ర్యాంకుల ద్వారా ఎదిగారని, అతను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా



వ్యవస్థాపక సభ్యుడు కూడా అని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడకు కారణాలు కూడా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ హెచ్‌ఓడి డాక్టర్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవం గ్రామ పంచాయతీ బూత్ నెంబర్ 124, 125, 126, 127, 128, 129లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమాన్ని అధికార పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. టీడీపీ తిరుపతి పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు క్రొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అధికారులు ఈ కార్యక్రమం జరిపారు. దయాకర్ రెడ్డి, బొబ్బేపల్లి అంకయ్య, కలికి మధు సూదన్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, చింతా సుబ్బారామిరెడ్డి, దువ్వూరు ప్రభాకరరెడ్డి, గూడూరు సుబ్బారావు, మారుబోయిన వెంకటరమణయ్య,



గోలి రాము బద్రి, దాసరి రామకృష్ణ తంబి రామయ్య, ఇడంపల్లి శివ, ఉప్పల హరి, ఉప్పల ప్రసాద్, షేక్ మౌలాలి పర్వతాల వేణు, పర్వతాల ప్రసాద్, మేకల శివ, మేకల పెంచలయ్య, ఎన్. రాంమోహన్, ఆరెద్దుల శీను, వెంకటేష్, వలిపి వెంకటేశ్వరులు, గ్రామ సచివాలయం సిబ్బంది హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం పింఛన్ సొమ్ములు ఇస్తుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుంచి కొత్త పింఛన్లు కూడా మంజూరు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసు కొని యువకుడి ఆత్మహత్య

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని యాదవవీధిలో ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన శుక్రవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. పల్లపు రామయ్య (31) తనతల్లి జయమ్మతో కలిసి గత కొంత కాలంగా యాదవవీధిలో నివాసముంటున్నాడు. ఏలాంటి పని చేయకుండా ప్రతినిత్యం తల్లిని డబ్బులు కోసం వేధించేవాడు. తల్లి సైతం రామయ్యను మందలిస్తుండేది. జయమ్మ గురువారం సామాజిక పింఛన్ తీసుకొనేందుకు స్వగ్రామమైన మండలంలోని యర్రబల్లిగడ్డ బీసీ కాలనీకి వెళ్ళింది. ఈ తరుణంలో మనస్తాపం చెందిన రామయ్య ఇంట్లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకొన్నాడు. శుక్రవారం ఉదయం ఇంటికొచ్చిన తల్లి రామయ్య ఉరి వేసుకొని ఉండడాన్ని గుర్తించి స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించింది. వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్గం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.



## పంచాయతీలో బహిరంగ వేలంపాటలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం వివిధ అంశాలకు సంబంధించి సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ కరీముల్లా బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ బస్టాండ్లో లోని వాహనాలు, మాంసం, కూరగాయల మార్కెట్లో లో రోజు వారి రుసం వసూలుకు, మార్కెట్లో దక్షిణం వైపు గల గదికి వేలంపాటలు నిర్వహించారు. ఈ బహిరంగ వేలంపాటల్లో 26 మంది పాటదారులు పాల్గొనడంతో పోటాపోటీగా వేలంపాటలు సాగాయి. చివరికి షేక్ ఖాలిద్ అనే వ్యక్తి రూ.10,12,000లకు పాటపాడి ఆయా అంశాలను వేలంపాటల్లో దక్కించ కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా, వార్డుసభ్యులు ఉప్పుటూరి శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రంగనాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఏఎస్పేట ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. రోల్ ఆఫ్ యూత్ టు ప్రివెంట్ సైబర్ క్రైమ్ అనే అంశం మీద వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఎస్ఐ ఏ.సైదులు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ప్రథమ బహుమతి పివి హేమ శృతి చౌదరి రెండవ బహుమతి వి.సాయి మహత్ మూడవ బహుమతి పి.ప్రవల్లికలు సాధించారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. సమాజంలో పోలీసుల యొక్క విధులను విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరాల వల్ల సమాజంలో ఎలా మోసాలకు గురవుతున్నారు. ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి హెచ్ఎం కె.దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయులు ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రమేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

### - విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించాలని ఎక్కడ కూడా అంతరాయలు ఉండకూడదని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ తెలిపారు. నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్‌లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కె.వి, 11 కె.వి. లైన్లలో పెట్రోలింగ్ పూర్తి చేయాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాతో పాటు ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణమే వాటి పరిష్కారంలో చొరవ చూపడంటూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ వృథాపై దృష్టి సారించి అరికట్టేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలైనా ట్రాన్స్ఫార్మర్ ఫీజులు మార్చడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వంటి వాటికి తక్షణం అధికారులు, సిబ్బంది స్పందించాలన్నారు. డీసీ లిస్ట్ పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డీసీ లిస్ట్ గడువులోగా పూర్తి చేసి రెవిన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీస్‌లు జారిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు www.pmsuryaghar.gov.in లో రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వ రాయతీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గృహవినియోగదారులకు ప్రభుత్వం సోలార్ రూప్ టాప్ ప్లాట్ సామర్థ్యం ఒక కిలోవాటుకు నెలకు 120 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి ఎనిమిది వేల రూపాయలు, రెండు కిలో వాట్లకు నెలకు 240 యూనిట్స్ చొప్పున వినియోగదారులకు ఏడాదికి రూ.20000, మూడు కిలో వాట్లకు నెలకు 360 యూనిట్లు చొప్పున వినియోగదారానికి ఏడాదికి 32,400 ఆదా అవుతుందని తెలిపారు. కిలో వాట్ కింద 30వేలు, రెండు కిలో వాట్స్ కింద 60వేలు, మూడు కిలోవాట్‌కు 78వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ రూప్ టాప్ గురించి వినియోగదారునికి అందరికీ తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు భవనాల మీద సోలార్ రూప్ టాప్ నెలకొల్పు అంశాలపై చర్చించారు. సోలార్ రూఫ్ టాప్ సబ్సిడీ పొందుటకు లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ (కెనరా బ్యాంక్) ప్రదీప్ కుమార్ 94409 05325 వారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, నరసింహ రావు పాల్గొన్నారు.

# సేవ ద్వారా నేర్చుకోవడం (సేవ సే సీకెన్)

### భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడ మంత్రిత్వ శాఖ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు. ఆధ్వర్యంలో శుక్రవారం, సేవ ద్వారా నేర్చుకోవడం (సేవ సే సీకెన్) కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని సర్వజన ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిజిహెచ్ సూపరిండింటెంట్ డా.సిద్దా నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఆసక్తి కలిగిన నర్సింగ్ స్టూడెంట్స్ ని ఎంచుకొని, మై భారత్ పోర్టల్‌లో అనుసంధానం చేసి, వారి ద్వారా 120 గంటలు (నెల రోజులు) వైద్య సేవలు అందించడం, తద్వారా యువతలో సేవా భావాన్ని పెంచడం, దేశభక్తి పెంచడం, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. అడిషనల్ సూపరిండింటెంట్ షేక్ మస్తాన్ భాష మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు అనునిత్యం యాక్సిడెంట్ కేసులు ట్రామా విభాగానికి వస్తుంటాయని, వారికి అత్యవసర చికిత్సలు అందించే దానికి నర్సులు ఎంతగానో ఉపయోగపడతారని, అదేవిధంగా సర్జరీ అయినటువంటి పేషెంట్లకు సకాలంలో మందులు అందజేసి వారికి స్వస్థత చేకూర్చే దానికి దోహదపడతారని, ఇంకా ఇన్వెస్టిగేషన్స్, ఎక్సరే, ఎమ్మారై, సిటి స్కాన్, ఫార్మకాలజీ నందు రద్దీని తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఏ.మహేంద్ర రెడ్డి, జిల్లా పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, నర్సింగ్ సూపరిండిండెంట్ గిరిజా, నెల్లూరు నర్సింగ్ స్కూల్ టూటర్స్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



### సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో పాత బస్టాండ్ సెంటర్ నందు ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింహపురి ముద్దుబిడ్డ స్వతంత్ర సమరయోధుడు మేము మద్రాశీలం కాదు ఆంధ్రులమని ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి శాంతి సహనం ఆయుధాలుగా తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలిపే ప్రాణత్యాగం చేసిన ఆ మహనీయుని స్మరిచ్చు కున్న యువత అందరూ కూడా ఆయన అడుగుజాడల్లో నడవాలని మనస్పూర్తిగా కోరుకుంటూ.. ఎన్డీఏ కూటమి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా చట్టాలను గౌరవిస్తూ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ నేడు రాష్ట్ర అభివృద్ధి ప్రజలకి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ పరిపాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వానీ గెలిపించిన ప్రజలందరికీ సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండలం నాయకులు సందూరి శ్రీహరి స్థానిక పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, యనమల మధు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు షేక్ జమీర్, స్థానిక జనసైనికులు సంజు రాకేష్, ప్రసాద్, ప్రవీణ్, దినేష్, శ్రీరామ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్‌లో దీపం.2 పథకంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, బట్వాడిపాలెం సెంటర్లో దీపం.2 పథకాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆర్‌డిఓ. నాగ సంతోష్ అనూష, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పిండి శాంతిశ్రీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికలవేళ చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని, మన రాష్ట్ర జీవనాడి పోలవరాన్ని, రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత వైసీపీ అనాలోచిత నిర్ణయాలవల్ల ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రాన్ని నేడు సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిండి సురేష్, తాటి వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఊరందూరు సురేంద్ర బాబు, మన్నెం పెంచల నాయుడు, టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్ రసూల్, పూడి ఆనంద్, చెంగలపట్టు శేఖర్, శశిధర్, నగిరి శేఖర్, చల్లా భాస్కర్, మారుతి, మనోహర్, నీతిరాజ్, అమీన్, ముజమీర్, చంద్ర, శ్రోణిత్, సాజిత్, జిలాని, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సాగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉచిత ఇసుక అమలు కోసం పోరాడినది కార్మిక సంఘం, సిఐటియు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘం వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో నియమించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పదివేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాష, కార్మిక సంఘం నాయకులు మీరా మొహిద్దిన్, కరిముల్లా, సర్దార్, సుభాని, ఉప్పలపాడు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలతో క్రాకర్స్ పంపిణీ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వికలాంగులు, అనాథలు, వృద్ధుల వసతి గృహము ఆశ్రమం నందు దీపావళి సందర్భంగా క్రాకర్స్ పంపిణీ చేయడం జరిగింది. వారితో కలిసి దీపావళి పండుగ జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా స్వర్ణ దీపం ట్రస్ట్ సభ్యులు, వృద్ధులు, వికలాంగులు సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా, సింహపురి సోషల్ సర్వీస్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండండి



- ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు చికిత్స వుంది
- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి
- మరో ఆరు నెలల్లో రెండో దశ క్యాన్సర్ స్క్రీనింగ్స్ నిర్వహిస్తాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కోవూరును క్యాన్సర్ రహిత నియోజకవర్గంగా చేయాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఆ లక్ష్య సాధనలో భాగంగానే కనీస వైద్య సదుపాయాలు లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అత్యాధునిక క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేస్తున్నట్టు ఆమె తెలిపారు. విడవలూరు మండల కేంద్రంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్స్ ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో వైద్య చికిత్సలు చేయించుకుంటే క్యాన్సర్ నియంత్రించ వచ్చున్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలో కోవూరు, ఇందుకూరుపేట, బుచ్చి, కొడవలూరు మండలాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్స్ నిర్వహించామని విడవలూరు మరో నాలుగైదు రోజుల పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించి క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేయించడంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆరోగ్య కార్యకర్తల కృషి అభినందనీయమన్నారు. భయాందోళనలు వీడి 35 ఏళ్ళు పై బడ్డ ప్రతి మహిళ ఏ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య సేవలు పొందొచ్చన్నారు. క్యాన్సర్ పరీక్షలు చేసే ప్రక్రియలో తమ సంపూర్ణ సహకారమందిస్తున్న స్విమ్స్ వైద్యులు, టెక్నికల్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ హాస్పిటల్‌కు చెందిన అంకాలజిస్ట్ డాక్టర్ హరిత, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డ్, వినీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెంగాళమ్మకు వేమిరెడ్డి దంపతుల భారీ విరాళం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దైవ ప్రసన్నతకై కొట్లాది రూపాయలు వెచ్చించే వేమిరెడ్డి దంపతులు సూళ్ళురుపేటలో కొలువై వున్న చెంగాళమ్మ అమ్మవారి ఆలయానికి రూ.12లక్షల రూపాయల విరాళం యిచ్చారు. చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ ఈఓ ప్రసన్న లక్ష్మికి 12లక్షల చెక్కును అందించారు. అందులో 5లక్షలు ఆలయానికి వచ్చే భక్తుల నిత్యాన్న దానానికి మరో 7 లక్షలు ఆలయ అభివృద్ధికి వినియోగించాలని కోరారు.




సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49


## నేను వస్తున్నానని శుభ్రం చేశారా..?

- అధికారులపై ఎమ్మెల్యే ఫైర్

# మహిళలకు వరం.. దీపం 2.0

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబునాయుడు
- నెల్లూరు 9వ డివిజన్‌లో దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ
- నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి
- అర్బన్‌లో 61,143 మందికి ప్రయోజనం
- త్వరలో ఉచిత బస్ ప్రయాణికి శ్రీకారం
- ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం
- రానున్న ఐదేళ్లలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా చేస్తా
- మొదటి ప్రాధాన్యత అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటిపథకానికి...
- అర్హులైన వారికి ఉచిత సిలిండర్లు అందజేత






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా సుపరిపాలన సాగిస్తున్నారని అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి అందినకాడికి అన్నీ తాకట్టు పెట్టి సుమారు 10 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు చేయడంతో ఖజానా ఖాళీ అయిపోయిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తనదైన శైలీలో ప్రసంగించారు. నెల్లూరు 9వ డివిజన్‌లో శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. దీపం 2.0 పథకానికి అర్హులైన వారందరికీ ఉచితంగా సిలిండర్లను పంపిణీ చేశారు. గ్యాస్ బండిని జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిపొందిన వారితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు. ఉదయం లేస్తే.. రాత్రి పడుకునేవరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు. అరెస్ట్, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉంటున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీంటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రి తెలిపారు. ఆ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వపాలనలో జగన్ ఖజానాను ఖాళీ చేయడంతో అప్పులే మిగిలాయని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నారని చెప్పారు. ప్రజలకు మాటిచ్చాం కాబట్టి.. ఇచ్చిన మాటను తప్పకుండా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే సంక్షేమంతో పాటు రాష్ట్ర డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డెవలప్‌మెంట్ లేకపోతే యువతకు భవిష్యత్ లేదన్నారు. ఇండస్ట్రీస్ వస్తే యువతను ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. సంక్షేమ పథకాల్లో భాగంగా పెన్షన్ల పెంపు చేశారని, అదేవిధంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలను నెల్లూరు ప్రజల తరపున తెలియజేస్తున్నామన్నారు. దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. నెల్లూరు అర్బన్‌లో 61,143 మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతుందని మంత్రి తెలియజేశారు. ఈ పథకం కింద ప్రతి నాలుగు నెలలకొకసారి ఒక సిలిండర్ ఉచితంగా లభిస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత మీరు డబ్బు కట్టి సిలిండర్ తీసుకున్న 24 నుంచి 48 గంటలలోపు తిరిగి నగదు పొందవచ్చని తెలిపారు. ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామని, అదేవిధంగా చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు అందిస్తామని, రైతులు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 10లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని తీవ్రస్థాయిలో మంత్రి నారాయణ మండిపడ్డారు. రాష్ట్రంలో అందివచ్చిన అన్నీంటిని తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన జగన్ చేశారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా పాలన సాగిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగా 74వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు. నెల్లూరులో ఆగిపోయిన పథకాలన్నీంటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా పార్కుల డెవలప్‌మెంట్, నగరంలో పలుచోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని చేపడుతుమని తెలిపారు. ఇందుకోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఆర్డీవో అనుష, డీఎస్‌వో వెంకటరమణ, సివిల్‌సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, నుడా మాజీ ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ అనురాధ, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం సంధర్బంగా మూలవర్లకు అభిషేకం, తిరుప్పావడ సేవ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సంధర్బంగా మూలవర్లకు అభిషేకం, తిరుప్పావడ సేవ కార్యక్రమాలు అర్చకస్వాముల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. అదేవిధంగా శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభి షేకం కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారికి స్వాతి నక్షత్రం శుక్రవారం కలిసి రావడం విశేషం అని అదేవిధంగా ఈనెల తేది 29న కార్తిక మాసంలో కూడా శుక్రవారం స్వాతి నక్షత్రం కలిసివస్తున్నది అని, స్వాతి నక్షత్రం రోజున తిరుప్పావడ సేవ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు నూట పదహారు రూపాయలు చెల్లించి రసీదు పొంది పాల్గొనవలసిందిగా, భక్తులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవలసినదిగా కార్యనిర్వహణాధికారి తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం స్వాతి నక్షత్రం సందర్భంగా తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పై పూజ కార్యక్రమాలులో ఆలయ



కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చక స్వాములు, కృష్ణమా చార్యులు, మురళీధరా చార్యులు, అప్పలా చార్యులు, రాఘవా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# నేను వస్తున్నానని శుభ్రం చేశారా..?

## - అధికారులపై ఎమ్మెల్యే ఫైర్



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వీధిలైట్లు లేకుండా సైడ్ కాలువల్లో నీరు ప్రవహించకుండా రోడ్లపై చెత్త తీయకుండా అలానే ఉంచిన అధికారులు నేను వస్తున్నానని గ్రామాన్ని శుభ్రంగా చేశారా అని కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి వివిధ శాఖ అధికారులపై ఫైర్ అయ్యారు. పెన్నల్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తుమ్మగుంట గ్రామంలో ఎమ్మెల్యే శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదని సైడ్ కాలవల్లో చెత్తను తొలగించడం లేదని రోడ్లపై ఎక్కడ చెత్త అక్కడే ఉంటుందని అధికారులు ఎంత చెప్పినా స్పందించడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వస్తున్నారని గ్రామానికి శుభ్రం చేశారని తెలిపారు. దీంతో ఫైర్ అయిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నేను వస్తేనే గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతారా నేను రాకపోతే ఉంచాలా అధికారులపై ఫైర్ అయ్యారు. పంచాయతీ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే వీధి దీపాల నిర్వహణ కూడా ఎప్పటికప్పుడు లోపాలను సవరించి పరిష్కరించాలని కోరారు. గ్రామంలో ఉన్న తుమ్మ గంటలోని అయ్యప్ప స్వామి దేవస్థానం పరిస్థితి కూడా దారుణంగా ఉందని వచ్చే సంవత్సరం కార్తీకమాసానికి దీనిని పూర్వవైభవంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈమె వెంట సర్పంచ్ వినోద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవంబర్ 3వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** నవంబర్, డిసెంబర్ నెలలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పిల్లలు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని పసుపులేటి శేషయ్య పేర్కొన్నారు. బోగోలు బజార్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పసుపులేటి శేషయ్య, బోగోలు బిజెపి మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ.. నెల్లూరు శ్రీవత్స చెస్ట్, చిల్డ్రన్స్ క్లినిక్, శ్రీ బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ బిట్రగుంట వారి సహకారంతో బోగోలు పంచాయతీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వద్ద ఉన్న బచ్చు అమర కళ్యాణ మండపంలో నవంబర్ 3 ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఊపిరితిత్తులు, శ్వాస కోసి వ్యాధి నిపుణులు డాక్టర్ కె.కళ్యాణి దగ్గు, జలుబు, ఉబ్బసం, ఆయాసము ఊపిరితిత్తులోని క్యాన్సర్, పొగ తాగే వారిలో వచ్చే నెమ్ము ,గురక వంటి వ్యాధులను పరీక్షిస్తారని, చిన్నపిల్లలు పురిటి పిల్లల వైద్యులు డాక్టర్, కె.చిరంజీవి పిల్లలలో నెలలు తక్కువ, బరువు తక్కువ, ఆయాసం, ఫిట్స్,



పురిటి పిల్లల్లో వచ్చే కామెర్లు వంటి వ్యాధుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని. ఈ అవకాశాన్ని బోగోలు మండలంలోని ప్రజలు ఉపయోగించుకొని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తల రవిచంద్ర, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో అదానీ వరల్డ్ స్కూల్‌కి రెండవ స్థానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కలాం ఫౌండేషన్ నిర్వహించిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో అదానీ వరల్డ్ స్కూల్ రెండవ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల శుక్రవారం తెలియజేశారు. ఆరు నుంచి 8వ తరగతులకు వర్కింగ్ మోడల్ కేటగిరిలో మా పాఠశాలకు చెందిన రుషాన్, మోహినేష్, జతిన్‌లు రెండవ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో వంద పాఠశాలలు పోటీ పడగా అందులో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అర్డినో, అల్ట్రా సోనిక్ సెన్సార్ని ఉపయోగించి తయారు చేసిన స్మార్ట్ బ్లైండ్ స్టిక్ అద్భుతమైన పనితీరుని మెచ్చుకున్నారు. దీనికి మెంటర్‌గా నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులు అభిషేక్ గారికి అభినందనలు తెలియజేసారు. వినూత్నమైన స్మార్ట్ బ్లైండ్ స్టిక్ వాస్తవ-ప్రపంచ ప్రభావంతో పరిష్కారాలను రూపొందించడంలో మీ నిబద్ధతను ప్రదర్శిస్తుంది, మీ సంకల్పం, ఉత్సాహానికి సాక్ష్యమివ్వడానికి ఇది స్ఫూర్తిదాయకంగా ఉంది అనీ చెప్పారు. జాతీయ స్థాయిలో రెండవ స్థానం పొందడం చాలా సంతోషంగా ఉందని పిల్లల యొక్క కృషితో, తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎరువు దుకాణాల తనిఖీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ సహాయక సంచాలకులు శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు హెచ్చరికలు చేశారు. 16,420 రూపాయల విలువైన పురుగుమందుల అమ్మకాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. మందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పక జిఎస్టి బిల్లులు ఇవ్వాలని సూచించారు. రికార్డులు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంపల్లి చెరువు పనుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లి చెరువు మరమ్మత్తు పనులను గురువారం జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రమౌళిలలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.32 లక్షల జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ ఏజెన్సీ(జైకా) నిధులతో చెరువు మరమ్మత్తులు పనులు చేపడుతు న్నామన్నారు. చెరువు కట్టపై ముళ్లచెట్లను తొలగించడంతోపాటు తూము, అలుగులకు మరమ్మత్తులు చేపడతామ న్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఉదయగిరి ఆనకట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు వేణు, సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ రాక

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ 3వ తేది ఆదివారం నెల్లూరు జిల్లాకు విచ్చేయనున్నారు. ఆదివారం నంద్యాల నుండి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 10 గంటలకు నెల్లూరు చేరుకుని, జెడ్పి సమావేశ మందిరంలో జరిగే జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొంటారు. 12.30 నుండి 2గంటల వరకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉంటారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు మైనార్టీ సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 3గంటల నుండి 4గంటల వరకు ప్రజలు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై 4:30గంటలకు తిరిగి రోడ్డు మార్గంలో నంద్యాలకు వెళతారు.

## అమరజీవికి కాకాణి ఘన నివాళి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకి మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం, తన ప్రాణాన్ని త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములుకి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు, ఆయన సేవలను, త్యాగాన్ని గుర్తుచేసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్య వైశ్యులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తూ, నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు పేరిట నామకరణం చేయాలన్న వారి ఆశయాన్ని నెరవేర్చి, నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసిన వ్యక్తి, నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి అని కాకాణి గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తన 5 సంవత్సరాల పరిపాలనలో ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీ నాడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు సంస్మరణ సభలు నిర్వహించడంతోపాటు, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.